నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 10, 2023 | NIZAMABAD | పేజీలు : 8 PAGES




మహిళలకు టికెట్ ఇస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

## ఫ్రీగా బస్సు ప్రయాణం

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఇక ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకాన్ని శనివారం ప్రారంభించింది. రాష్ట్రంలో ఎక్కడికైనా పైసా చెల్లించకుండా మహిళలు ప్రయాణించే అవకాశం కల్పించింది.

-లోపలి పేజీల్లో..

## ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం



ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేస్తున్న పోచారం, వేముల, సుదర్శన్‌రెడ్డి

**ఉమ్మడి** జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు, కాంగ్రెస్‌కు చెందిన నలుగురు శాసనసభ్యులు పదవీ ప్రమాణం చేశారు. ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరయ్యారు.

3

## చివరి దశకు

# ధాన్యం కొనుగోళ్లు

ఎన్నికల వేళ జోరుగా సాగిన ప్రక్రియ

- పక్కాగా రైతులకు దక్కిన గిట్టుబాటు ధర
- ఉమ్మడి జిల్లాలో 8లక్షల టన్నుల దిగుబడులు
- రూ.1767 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు పూర్తి
- 1.32 లక్షల మంది రైతులకు అందిన గిట్టుబాటు ధర

-వివరాలు 8 లో..

**ఉమ్మడి జిల్లాలో** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశకు చేరింది. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించింది. ఎన్నికల సమరంలో బిజీగా ఉన్నప్పటికీ గత సర్కారు మాత్రం ధాన్యం సేకరణ విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టింది. ఈ సీజన్‌లో ఉభయ జిల్లాల్లో కలిపి 789 కొనుగోలు కేంద్రాల ద్వారా 1.32 లక్షల రైతుల నుంచి 8 లక్షలకు పైగా మెట్రిక్ టన్నులను ప్రభుత్వం సేకరించింది. ఇందులో 80 శాతానికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు కూడా జమ చేసింది. మరోవైపు, ప్రైవేట్‌గా కూడా ధాన్యం కొనుగోళ్లు భారీగా జరిగాయి. దళారులు మద్దతు ధర కంటే ఎక్కువ ఇచ్చి పెద్ద మొత్తంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం గమనార్హం. ప్రైవేట్ వ్యాపారులు రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైబడి కొనుగోలు చేసినట్లు అంచనా.

– నిజామాబాద్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీలో



## మాలధారణం నియమాల తోరణం

- ప్రారంభమైన అయ్యప్ప మండల దీక్షలు
- ప్రత్యేక పూజలతో సందడిగా మణికంఠుని కోవెళ్లు



# ఆందోళన అక్కర్లేదు



పిట్లంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

- కంటికి రెప్పలా కాపాడుకుంటా
- మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డుపెడతా
- సంస్థాగత ఎన్నికల్లో సత్తా చాటుదాం
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే షిండే

వివరాలు 8 లో

**బీఆర్ఎస్** నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సూచించారు. మీ ప్రాణాలకు నా ప్రాణాలు అడ్డం పెట్టి అందరినీ కాపాడుకుంటానన్నారు. ఓడిపోయామని బాధ పడాల్సిన అవసరం లేదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.

– పిట్లం, డిసెంబర్ 9